ఇండస్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఘనంగా 8వ వార్షికోత్సవం.

-విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి.-'ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి.

తుర్కయంజాల్, జనవరి 10(శాసన సభ):
తుర్కయంజాల్‌లోని ఇండస్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జీ- 20 సమ్మిట్ పేరుతో శుక్రవారం 8వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి హాజరై చైర్మన్ సుధీర్, కరస్పాండెంట్ రాఘవరెడ్డి,డైరెక్టర్లు పరీక్షిత్‌రెడ్డి, సంజీవరెడ్డి లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.

21వ శతాబ్దాన్ని నడిపేందుకు కావాల్సిన శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్ని, హ్యూమన్ రిసోర్స్‌ను ప్రపంచానికి భారత్ అందించబోతోందని అన్నారు. విద్యార్థులకు సృజనాత్మకత అవసరమని సూచించారు. సమాజంలో జరిగే ప్రతి అంశాన్ని పరిశీలించాలన్నారు మారుతున్న కాలంతో పాటు విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో నైపుణ్యాతను అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.

అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. అలాగే పలు క్రీడల్లో ఇంటర్నేషనల్ స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ,ప్రియా డామిని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

-గాంధీజీ లో అలరించిన సంక్రాంతి సంబరాలు-అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్న గాంధీజీ విద్యార్థులు

చండూర్ జనవరి 10 (శాసనసభ న్యూస్):
చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాఠశాల మైదానంలో సంక్రాంతి ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పేర్చి రంగు రంగులతో, ఆటపాటలతో, విద్యార్థుల హరిదాసు వేషాధారణతో సంక్రాంతి పండుగకు స్వాగతం పలికారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మొదటి రోజు రంగురంగులతో ఇంటి ముందు వాకిట్లో సంక్రాంతి ముగ్గులు వేసి, భోగిమంటలు వెలిగించి ఆ మంటల్లో పిడికలు వేసి, ఆ పిడికల భస్మాని నుదుట పెట్టుకుంటే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని, చేదు జ్ఞాపకాలను, పాత వస్త్రాలను భోగిమంటల్లో వేయాలని అన్నారు. అదేవిధంగా రేగు పండ్లను నీళ్లల్లో వేసి, ఆ నీటితో స్నానం చేస్తే శుభం కలుగుతుందని సంక్రాంతి పండుగ గురించి విద్యార్థులకు వివరించారు. నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగకు స్వాగతం పలకాలని పిండి వంటలు, నూతన వస్త్రాలతో పండుగ జరుపుకోవాలని, అందరికి శుభం కలగాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు, ఆటపాటల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతి,సౌభ్రాతృత్వం పెంపొందించేవే పండుగలు

-జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి.

-తులేకలాన్ లో ఘనంగా ముక్కోటి ఏకాదశి , మదార్ సావుల ఉర్సు.

ఖఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి జనవరి 10ప్రజల మధ్యన ప్రేమ , శాంతి , సౌభ్రాతృత్వం పెంపొందించడానికి పండుగలు దోహదం చేస్తాయని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. తులేకలాన్ గ్రామంలో మదార్ సావుల దర్గా పునరుద్ధరణ చేసి ఐదేండ్లు పూర్తయిన సందర్భంగా ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తాంజనేయ దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్గా ఉర్సు ఉత్సవాలు , ముక్కోటి ఏకాదశి వేడుకలు ఒకేరోజు గ్రామస్థులంతా కలిసి వైభవంగా నిర్వహించడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ముఖ్యఅతిదిగా హాజరైన వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అందరూ కలిసి మెలిసి గుడి , ధర్గా , చర్చి నిర్మించుకొని మంచి వాతావరణాన్ని తయారుచేసి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

గతంలో రాజకీయ కక్షలతో అట్టుడికిన గ్రామం నేడు సామరస్యానికి ప్రతీకగా నిలిచి , అభివృద్ధిలో అగ్రగామిగా ఎదిగిందని చెప్పారు. గ్రామం నుండి ఉన్నత స్థాయికి ఎదిగిన ఇంటలిజెన్స్ డిజిపి బత్తుల శివధర్ రెడ్డి ఆదర్శంగా యువత అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారని అన్నారు. గ్రామంలో వందల సంవత్సరాల చరిత్ర కలిగిన భక్తాంజనేయ దేవాలయం , పోచమ్మ గుడి , మదార్ సావుల ధర్గా లను పునర్నిర్మాణం చేసుకోవడమేగాక , నూతనంగా శివాలయం , చర్చి ల నిర్మాణం కూడా జరిగిందని ఆయన వివరించారు. వీటితో పాటు రోడ్లు , ట్యాంకులు , డ్రైనేజీలు , పచ్చదనం , స్మశాన వాటికల నిర్మాణాలు తదితర అభివృద్ధి పనులు పూర్తయినట్లు చెప్పారు. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయలు , మిగతా సమయాల్లో అభివృద్ధి అనే మంత్రం యువతకు బోదపడితే గ్రామాల్లో అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని అన్నారు. గ్రామంలో ఊరేగింపు నిర్వహించిన అనంతరం ధర్గా కమిటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు , మాజీ సర్పంచులు యాదగిరి , బీరప్ప , జయమ్మ , మాజీ ఎంపిటిసిలు నాగటి నాగమణి , బండ ఎంకమ్మ , సొసైటీ వైస్ చైర్మన్ సామ రవీందర్ రెడ్డి , ఉపసర్పంచ్ బాసాని రాజిరెడ్డి , పోలీస్ రామచంద్రా రెడ్డి , యెర్నాగి రవీందర్ , గుజ్జ యాదగిరి , నాగటి నరేష్ , ధర్గా కమిటీ సభ్యులు కలకొండ బాష , జక్కుల నర్సింహ్మ , మల్లేష్ గౌడ్ , సత్తు జనార్దన్ రెడ్డి , బత్తుల విజయరంగా రెడ్డి , కోడూరి శ్రీశైలం , యెర్నాగి యాదయ్య , ఖాజాపాష , రహీమ్ , ఇబ్రహీం , వీరన్న , దేవాలయ కమిటీ సభ్యులు సీతారామచారి , జక్కుల యాదగిరి , చెనమోని నర్సింహ్మ , శ్రీరాంరెడ్డి , వెంకటేష్ , సత్తు విఠల్ రెడ్డి , రమేశ్ , ఆంజనేయులు , బోడ సత్యం , అశోక్ , బోడ రవి , రాజు , కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

మాసబ్ చెరువును పూర్తిస్థాయిలో సర్వే చేయాలి.

తుర్కయాంజాల్, జనవరి 10(శాసన సభ):
తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మాసబ్ చెరు వును పూర్తిస్థాయిలో సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేయడంతో పాటు సర్వే నంబర్ 205 కూడా సర్వే చేసి చెరువు ఎఫ్ టి ఎల్ పరి ధిని వెలికి తీయాలని తుర్కయాంజాల్ మాసబ్ చెరువు పరిరక్షణ సమితి సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం మాసబ్ చెరువు పరిరక్షణ సమితి సభ్యులు మాసబ్ చెరువును పరిశీలించి మాట్లాడుతూ.. సర్వే నంబర్ 205ను పూర్తి స్థాయిలో సర్వే చేసి చెరువు ఎఫ్ఎఎల్ భూమిని వెలికితీయాలని కోరారు. ఆదిత్యనగర్ ప్రాంతంలో నివాసముంటున్న ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమయంలో తాము ఉంటే చెరువుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని వారికి ఇచ్చేవారిమని తెలిపారు. అలాగే చెరువులో వేసిన విగ్రహాల శిథిలాలను వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో చెరువు పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు బచ్చిగళ్ల రమేష్, తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్లు కల్యాణ్ నాయక్, కొశికె ఐలయ్య,కల్యాణ్‌నాయక్,నాయకులు బోసుపల్లి ప్రతాప్, కొంతం యాదిరెడ్డి, , బొక్క వంశీధర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, గుత్తా మహేందర్‌రెడ్డి, రావుల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

డాన్ బోస్కోజూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

చండూర్ జనవరి 10 (శాసనసభ న్యూస్): స్థానిక డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించుకోవడమైనది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ తెలుగు ప్రజలందరికి సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాలలో విద్యార్థినిలకు రంగవల్లి పోటీలను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్దులు, యాజమాన్యం పాల్గొనడం జరిగినది.

సన్ షైన్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

చండూర్ జనవరి 10 (శాసనసభ న్యూస్):
సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక సన్ షైన్ పాఠశాలలో విద్యార్థినిలు పాఠశాల ఆవరణలో రంగురంగుల ముగ్గులతో రంగవల్లులను చూడముచ్చటగా కన్నుల పండుగగా తీర్చిదిద్దారు. అదేవిధంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మా వెంకన్న మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది రైతులకు పెద్ద పండుగ ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ఇంటికి వచ్చే సమయం కాబట్టి రైతులకు సంతోషాన్ని స్తుందని, హరిదాసులు, గంగిరెద్దులు, గొబ్బెమ్మలు మొదలగు వాటితో సంక్రాంతి పండుగ కళకళలాడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రవికాంత్, వినయ్, నాగమణి, లతీఫ్ పాషా, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

ఫార్మా రైతులకు ఇండ్ల స్థలాల పంపిణీ

గ్రామపంచాయతీ కార్యాలయం నోటీస్ బోర్డులో ప్రచురణ-తాసిల్దార్ అయ్యప్ప

అర్హులైన లబ్ధిదారులకు ప్లాట్లు రిజిస్ట్రేషన్ రాజస్వ మండల అధికారి

యాచారం శాసనసభ న్యూస్ (జనవరి 10):. మండల పరిధిలో గ్రీన్ ఫార్మాసిటీ భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కింద ఒక్కో రైతుకు ఒక ప్లాట్ చొప్పున ప్రభుత్వం ఆదేశాల మేరకు పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు యాచారం తాసిల్దార్ అయ్యప్ప ఒక ప్రకటనలో తెలిపారు. తమ తమ గ్రామ పంచాయతీ కార్యాలయం నోటీస్ బోర్డులో ప్రచురించారు. ఫార్మా రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా కురుమిద్ద 1240, నానక్ నగర్ 359, మేడిపల్లి 1601, తాడిపర్తి 545, మొత్తం 3745 ఇండ్ల స్థలాల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి అభ్యంతరాలు ఉన్నచో సంబంధిత అధికారులకు, లేదా ఇబ్రహీంపట్నం ఆర్డిఓ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. తదుపరి దరఖాస్తులను పరిశీలించి త్వరలోనే ప్లాట్లను లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసి వారికి అందించడం జరుగుతుందని రాజస్వ మండలాధికారి తెలిపారు. రైతులందరూ ఏటువంటి అనుమానం లేకుండా ప్రభుత్వ అధికారులకు సహకరించాలని కోరారు.